## కట్టమైసమ్మకు ఎమ్మెల్యే మల్లారెడ్డి పూజలు



కట్టమైసమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**శామీర్‌పేట, జూన్ 2:** శివసత్తుల పూనకాలు, పోతరాజుల వీరంగాల మధ్య అలియాబాద్ కట్టమైసమ్మ జాతర భక్తి శ్రద్ధలతో జరిగింది. గ్రామ పెద్దలు మైలబోనం, పట్టుచీర ఘటం ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. దాత వెండి కిరీటం విరాళంగా అందజేయగా జాతర సందర్భంగా రంగం భవిష్యవాణి, సర్వగంప, గంగతెప్ప, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### బొడ్రాయి పండుగకు మల్లారెడ్డికి ఆహ్వానం

**ఘట్‌కేసర్:** ఈనెల 6, 8న అవుషాపూర్‌లో జరిగే బొడ్రాయి ప్రతిష్ఠాపన, బోనాల వేడుకల్లో పాల్గొనాలని కోరుతూ మాజీ మంత్రి మల్లారెడ్డిని మండల బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు కలిసి ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో మండల సహకార సంఘం మాజీ చైర్మన్ భిక్షపతి గౌడ్, మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఉప సర్పంచ్ అయిలయ్య యాదవ్, నాయకులు దయాకర్, విరేశం, నర్సింహ ఉన్నారు.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

**శామీర్ పేట, జూన్ 2 :** రెవెన్యూ సదస్సులను ఈనెల 3 నుంచి గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు మూడుచింతలపల్లి,శామీర్‌పేట తహసీల్దార్లు వెంకట నర్సింహా రెడ్డి, యాదగిరి రెడ్డి తెలిపారు. మూడు చింతలపల్లి –చిన్నపర్వతాపూర్ గ్రామ సదస్సు రైతు వేదికలో, నాగిశెట్టిపల్లి గ్రామానికి సంబంధించి గ్రామపంచాయతీ కార్యాలయం నిర్వహించనున్నట్లు తెలిపారు.శామీర్ పేట్ మండలంలో పోతాయిపల్లి వార్డు కార్యాలయం, యాడారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 9నుంచి జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 2:** తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా జర్నలిస్టులకు ఈనెల 9, 10 వ తేదీల్లో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించే శిక్షణ తరగతులకు హాజరుకావడానికి ఆసక్తి గల వర్కింగ్ జర్నలిస్టులు తమ పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఈనెల 6 లోపు నమోదు చేసుకోవాలని సూచించారు.

## దారిదోపిడీకి పాల్పడిన ముగ్గురి రిమాండ్



నిందితులు జవహర్, రాజు,శ్రవణ్

**ఘట్‌కేసర్, జూన్ 2:** ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారంజరిగింది. ఇన్‌స్పెక్టర్ పరుశురాం కథనం ప్రకారం..యంనంపేట్ చౌరస్తా వద్ద శనివారం రాత్రి జనగామ జిల్లా కేంద్రంలోని వెంకన్నకుంటకు చెందిన దస్తగిరి బాబు అదే ప్రాంతానికి చెందిన సాయి లిఖిత్‌తో కలిసి కూరగాయలలోడుతో బోయిన్ పల్లి మార్కె ట్ కి వెళ్లి తిరిగి యంనంపేట్ చౌరస్తా వద్దకు చేరుకున్నారు. అక్కడ వారి వాహనాన్ని అక్కడ ఆపి మూత్ర విసర్జన చేస్తుండగా అక్కడే మాటువేసి ఉన్న ఘట్‌కేసర్‌కు చెందిన సగ్గు జవహర్, పత్తి రాజు, బంగారు శ్రావణ్ ఇద్దరిని బెదిరించి వారి వద్ద ఉన్న రూ. 4వేల నగదుతో పాటు సాయి లిఖిత్ ఫోన్ నుంచి రూ.5వేలు పేటీఎం ద్వారా తీసుకొని పరారయ్యారు. భయాందోళనకు గురైన ఇద్దరు ఆదివా రం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరిపి నిందితులను అరెస్టు చేసి డిమాండ్‌కు తరలించారు. నిందితులు మద్యం మత్తులో నేరానికి పాల్పడినట్లు పేర్కొన్నారు.కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం



చిన్నారుల కూచిపూడి నృత్య భంగిమ

**రామంతాపూర్ ,జూన్ 2:**ఉప్పల్ మినీ శిల్పారామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సోమవారం డాక్టర్ జ్యోతి శేఖర్ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అకట్టుకుంది. గజవదన బ్రోవవే, శ్రీవిఘ్న రాజాం భజే, విన్నపాలు వినవలె, రామచంద్రుడితడు, నామరామాయణం, శివాష్టకం, నీలమేఘ శరీర, అష్టపది, వసంత స్వరజతి అంశాలను గాయత్రీ, అంవిత పావని, నోషిత, వైష్ణవి, ఈషా, లిఖిత, భవజ్ఞ కళాకారుల నృత్యాలు అలరించాయి.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**రామంతాపూర్,జూన్2:** రామంతాపూర్ కుమ్మర సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగాఎన్నికైనట్లు సంఘం ఎన్నికల అధికారి నెల్లుట్ల గోపినాథ్ ప్రకటించారు. సోమవారం నూతన కమిటీ అధ్యక్షుడిగా మాడ్గుల నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా సిలివేరు ధరమ్ కుమార్, కోశాధికారిగా కుమ్మరి రమేష్, ఉపాధ్యక్షులుగా కోటమర్తి వెంకటేష్, గుండారపు రాజమల్లు, మాడుగుల రాజేష్, కటుకూరి రాంబాబు, సంయుక్త కార్యదర్శులుగా సిలివేరు చిన్నశంకర్, మా డ్గుల శ్రీనివాస్, కార్యనిర్వాహణ కార్యదర్శులుగా కటుకూరి లింగస్వామి,సిలివేరు యాదయ్య, మారెల్లిగడ్డ కృష్ణ, ఏరుకొండ రామాంజనేయులు ఎన్నికైనారు. గౌరవాధ్యక్షులుగా శ్రీమంత్ శ్రీనివాస్‌ను నియమించింది. ఈ కార్యక్రమానికి అఖిల భారత కుమ్మర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిలివేరు శంకర్ ప్రజాపతి ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు.కార్యక్రమంలో సంఘం నాయకులు సిలివేరు నరసింహ, మాజీ అధ్యక్షులు కుమ్మరి రమేష్, నల్లవెల్లి శంకరయ్య, తాటికంటి రాము, అనకాపల్లి అప్పలరాజు, నాంపల్లి రాములు, కొలిచెల్మి కృష్ణ, కటుకూరి వెంకన్న, మాడుగుల పెద్ద నర్సింహ, రమేష్, చంద్రశేఖర్, మహేష్, మాణిక్ రావు, సభ్యులు పాల్గొన్నారు.



కుమ్మర సంఘం ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు



ఘట్‌కేసర్ పట్టణంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తదితరులు



మేడ్చల్ రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించిన అధికారులు, నేతలు



ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డీసీ ఆంజనేయులు

# కేసీఆర్ ఉద్యమంతోనే 'తెలంగాణ' సాకారం

- ఘనంగా రాష్ట్ర ఆవిర్భా వ దినోత్సవం
- పలు చోట్ల జాతీయ జెండాల ఆవిష్కరణ
- సేవా కార్యక్రమాలు నిర్వహించిన పలువురు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అధికారులు, ప్రజలు



ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయం వద్ద జెండావిష్కరిస్తున్న కమిషనర్ భాస్కర్‌రెడ్డి





కలెక్టరేట్‌లో జరిగిన అవతరణ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, కలెక్టర్ గౌతమ్, తదితరులు

**జోన్‌బృందం:** మేడ్చల్, ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల పరిధిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయా డివిజన్లు, మండలాల్లో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధుల, అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా జై తెలంగాణ నినాదాలు మారుమోగాయి. మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయంలో, రాఘవేంద్రనగర్ జయశంకర్ చౌరస్తాలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఉప్పల్ డివిజన్ పరిధిలోని కమాన్ వద్ద, చిలుకానగర్ డివిజన్ పిస్తాహౌస్ వద్ద ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్లలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మల్కాజిగిరి గాంధీ పార్కులో రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఉద్యమం, అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితంగా ఏండ్ల నాటికల సాకారమైందన్నారు. జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరిగి వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, కలెక్టర్ గౌతమ్, డీసీపీ కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు .జాతీయ జెండాను పట్నం మహేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.



బోడుప్పల్: బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జెండాను ఎగరవేస్తున్న పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ ,నాయకులు.



జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ వసంత ఆధ్వర్యంలోఅవతరణ వేడుకలు



శామీర్‌పేట: మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో మాజీ సర్పంచ్ జాము రవి, జీపీ కార్యదర్శులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కమిషనర్ పవన్‌కుమార్.



శామీర్‌పేట సొసైటీలో జెండాను ఆవిష్కరిస్తున్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్యయాదవ్, మేనేజర్ నర్సింలు, డైరెక్టర్లు, సిబ్బంది.



మల్లాపూర్: మీర్‌పేట్ డివిజన్ వార్డు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ప్రవీన్ బీఆర్ఎస్ నాయకులు



పోచారం: అన్నోజిగూడలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు.



కీసరలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు



మల్లాపూర్:ఎస్‌రావునగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ శిరీషాసోమశేఖర్ రెడ్డి. బీఆర్ఎస్ నాయకులు సోమశేఖర్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, నాయకులు



పీర్జాదిగూడ: బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ మేయర్ వెంకటరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు



చర్లపల్లి: పారిశ్రామికవాడ ఐలా కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసిన టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ అనురాధ, ఐలా కమిషనర్ ప్రభాకర్, ఐలా చైర్మన్ రోషిరెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, పారిశ్రామికవేత్తల సంఘం నాయకులు, పారిశ్రామికవేత్తలు తదితరులు



శామీర్‌పేట: అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న కమిషనర్ చంద్రశేఖర్, మాజీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది.



మేడ్చల్ కలెక్టరేట్: నాగారం మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కమిషనర్ భాస్కర్ రెడ్డి, పాల్గొన్న మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది



జవహర్‌నగర్ : జాతీయ జెండాను ఎగురవేసిన మాజీ మేయర్ మేకల కావ్య తదితరులు



మేడ్చల్ కలెక్టరేట్: రాంపల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అవతరణ వేడుకలు

## విద్యార్థులు దేశ సేవకు సిద్ధం కావాలి



పోచారం మున్సిపాలిటీ నారపల్లి దివ్యానగర్‌లోని అక్షరభ్యాస్ కిట్‌ను కల్నల్ కుమార్‌కు అందజేస్తున్న నల్ల మల్లారెడ్డి.

**పోచారం,జూన్2:**విద్యతో పాటు సమాజ సేవ,దేశ భక్తి,మాతృ భూమి రక్షణకు విద్యార్థులు సిద్ధం కావాలని కల్నల్ ఎం.ఎస్ .కుమార్ అన్నారు. ఆ దిశగా ఎన్‌సీసీ ఏర్పాటైందని ఆయన పేర్కొన్నారు. పోచారం మున్సిపాలిటీ నారపల్లిలోని దివ్యానగర్‌లో నల్ల మల్లారెడ్డి విద్యాసంస్థలో కొనసాగుతున్న ఎన్‌సీసీ శిక్షణ శిబిరాన్ని 'సోమవారం ఆయన సందర్శించి శిక్షణ పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న కేడెట్లకు అన్ని వసతులు కల్పిస్తున్న నల్ల మల్లారెడ్డికి కల్నల్ కుమార్ ధన్యావాదాలు తెలిపారు.నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల ప్రతినిధులు దివ్య నల్ల,ఆర్మీ అధికారులు,ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొన్నారు. అనంతరం నిర్వహిస్తున్న అక్షరభ్యాస్ కిట్‌ను కల్నల్ కుమార్‌కు నల్ల మల్లారెడ్డి అందజేశారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పీఈటీ వసుమతి ప్రతిభ



పీఈటీ వసుమతిని అభినందిస్తున్న పలువురు

**మల్కాజిగిరి, జూన్ 2:** జాతీయ,రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్‌లో పీఈటీ టీచర్ వసుమతి ప్రతిభ చూపారు. గతనెల 29 నుంచి జూన్ 1 వరకు ఢిల్లీలో జరిగిన జాతీయ, రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మౌలాలిలోని సికింద్రాబాద్ మైనార్టీ గురుకుల పాఠశాలలో పీఈటీ టీచర్‌గా పనిచేస్తున్న వసుమతి 63కిలోల సీనియర్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం, రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. వసుమతిని తెలంగాణ పవర్ లిఫ్టింగ్ కార్యదర్శి జె. చంద్ర శేఖర్, ప్రిన్సిపాల్ ఉపాధ్యాలు తదితరులు అభినందించారు.

## రోడ్డు ఇలా..వెళ్లేదెలా..?

**కీసర, జూన్ 2:** దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధి అంకిరెడ్డిపల్లి రోడ్డు దుస్థితి మరీదారుణంగా మారింది. అంకిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి అంకిరెడ్డిపల్లి వరకు రోడ్డుపై అడుగడుగునా గుంతలు పడి ప్రయాణం ప్రమాదకరంగా మారింది.కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుపై ప్రజలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలమయంగా మారిన అంకిరెడ్డిపల్లి రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.



అడుగడుగున గుంతలతో నరక ప్రాయంగా మారిన అంకిరెడ్డిపల్లి రోడ్డు

## రౌడీ షీటర్‌కు జరిమానా

**ఘట్ కేసర్, జూన్ 2:** బైండోవర్ ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు ఘట్‌కేసర్‌కు చెందిన రౌడీషీటర్ కుంట్లమధు గౌడ్‌కు 2వ తరగతి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ రూ.25 వేల జరిమానా విధించినట్లు ఘట్‌కేసర్ ఇన్ స్పెక్టర్ పరశురాం తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన రౌడీషీటర్ కుంట్ల మధు గౌడ్ 2010 సంవత్సరం నుంచి వివిధ నేరాలలో పాల్గొన్నందుకు గాను 7 కేసులు నమోదయ్యాయి. వివిధ నేరాలు చేయటంతో పాటు చెడు నడత కలిగిన కుంట్ల మధు గౌడ్ పై ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ ఓపెన్ చేశారు. రౌడీ షీటర్ ఓపెన్ అయిన తర్వాత కూడా 4 క్రిమినల్ కేసుల్లో పాల్గొన్నారు. దాంతో ఘట్‌కేసర్ పోలీసులు గత సంవత్సరం నవంబర్ 16న సత్ప్రవర్తన మంచి నడవడిక కోసం రెండో తరగతి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, ఘట్ కేసర్ మండల తహసీల్దార్ ముందు హాజరుపరచగా ఒక సంవత్సరం పాటు మంచి నడవడికతో మెలిగి ఉండుటకు బైండోవర్ చేశారు. వారి ఆదేశాలను ఉత్తర్వులను బేఖాతర్ చేసి డిసెంబర్18న ఒక క్రిమినల్ కేసులో మళ్లీ పాల్గొన్నారు. దీంతో రెండో తరగతి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, ఘట్‌కేసర్ మండల తహసీల్దార్‌ను తగిన చర్య తీసుకోవాల్సిందిగా కోరగా అతనిపై విచారణ జరిపి రూ.25వేల జరిమానా విధించినారు. సత్ప్రవర్తన లేని నిందితుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఇన్ స్పెక్టర్ పరశురాం హెచ్చరించారు. ఈ మేరకు దర్యాప్తు జరుపుతున్నట్టు పేర్కొన్నారు.

### పోచారంలో పేకాటరాయుళ్ల అరెస్టు

**పోచారం,జూన్2:** బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న ఆరు వ్యక్తులను పోచారం పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. పోచారం పోలీస్టేషన్ పరిధిలోని యంనంపేట్ బయ్యన్న గుట్ట ప్రాంతంలోని బహిరంగ ప్రదేశంలో కొంత మంది పేకాట ఆడుతున్నట్టు పోచారం పోలీసులకు సమాచారం అందింది. ఎస్ఐ నాగార్జున రెడ్డి సిబ్బందితో వెళ్లి పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో చెల్లపు సురేష్,షేక్ మస్తాన్ ,కె.బాలాజీ, జి.సురేష్,వల్లపు వెంకటేశ్,కుంచపు ప్రభుకుమార్ ఉన్నా రు. వీరి నుంచి కొంత నగదు,సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**మేడ్చల్/శామీర్‌పేట, జూన్ 2:** ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శామీర్‌పేట ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ లలిత, మేడ్చల్ ఐటీఐ ప్రన్సిపల్ హనుమానాయక్‌లు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ 2025–2026,27 విద్యా సంవత్సరానికి శామీర్‌పేటలో పలు కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈనెల 21 వరకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ స్కాన్ చేసి www.iZi. telangana.gov.in వెబ్ సైట్లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### పోస్టాఫీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 2:** పోస్టాఫీస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి అన్నారు. నాగారం మున్సిపల్ పరిధిలోని గోధుమకుంట వార్డు కార్యాలయంలో సోమవారం నూతన పోస్టాఫీస్‌ను సోమవారం ప్రారంభించారు. అంతకు ముందు 100 రోజుల ప్రణాళిక, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై అవగాహన ర్యాలీలను నిర్వహించారు. అనంతరం జంక్షన్ డెవలప్మెంట్, వనమహోత్సవ ప్రాంతాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ సంతోష్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలను పరిష్కరించండి సారు

**శామీర్‌పేట, జూన్ 2:** శామీర్‌పేటలో ప్రజా సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని, మున్సిపల్ అధికారులు పట్టించుకుని ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలని మాజీ సర్పంచ్ బత్తుల కిశోర్‌యాదవ్ కోరారు. ఈ మేరకు తూంకుంట మున్సిపల్ కార్యాయలంలో సోమవారం కమిషనర్ వెంకటగోపాల్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

### స్పోర్ట్ కిట్లు పంపిణీ

**రామంతాపూర్, జూన్ 2:** జీహెచ్ఎంసీ అందించిన ఆట వస్తువులను హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీశ్ సోమవారం చిన్నారులకు పంపిణీ చేశారు.

### యువకుడి బలవన్మరణం

**మేడ్చల్, జూన్ 2 :** యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...నేపాల్‌కు చెందిన రాహుల్ రమేశ్(27) మేడ్చల్ పట్టణంలో భార్యతో కలిసి నివాసం ఉంటూ మేడ్చల్ పారిశ్రామిక వాడలో పని చేస్తున్నాడు. ఆదివారం మద్యం తాగివచ్చి తన భార్య సరితా చౌదరితో గొడవ పడ్డాడు. తరచుగా ఇలా ఇరువురి మధ్య గొడవలు జరుగుతున్నాయి. గొడవ జరిగిన అనంతరం సరిత మార్కెట్‌కు వెళ్లింది. తరచూ భార్యతో గొడవలు జరుగుతుండటంతో మానసిక ఒత్తిడికి గురైన రాహుల్ రమేశ్ భార్య లేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.